“మీలో ఎవరైనా ఉదూ చేసి, తరువాత (పాదములకు) “ఖుఫ్”లను (“ఖుఫ్ఫైన్” – పలుచని తోలుతో చేయబడిన మేజోళ్ళు) తొడుగుకున్నట్లయితే, వాటిని తొడిగి ఉన్న స్థితిలోనే అతడు నమాజు ఆచరించవచ్చును, “జనాబత్” స్థితికి (సంభోగానంతర అశుద్ధ స్థితికి) లోనైతే తప్ప వాటిని కాళ్ళనుండి తీయకుండా వాటి పైన తడి చేతులతో ‘మసహ్’ చేయవచ్చును (తడమవచ్చు).”

అనస్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరైనా ఉదూ చేసి, తరువాత (పాదములకు) “ఖుఫ్”లను (“ఖుఫ్ఫైన్” –
పలుచని తోలుతో చేయబడిన మేజోళ్ళు) తొడుగుకున్నట్లయితే, వాటిని తొడిగి ఉన్న
స్థితిలోనే అతడు నమాజు ఆచరించవచ్చును, “జనాబత్” స్థితికి (సంభోగానంతర అశుద్ధ స్థితికి) లోనైతే తప్ప వాటిని కాళ్ళనుండి తీయకుండా వాటి పైన తడి చేతులతో ‘మసహ్’ చేయవచ్చును (తడమవచ్చు).” [ప్రామాణికమైన హదీథు] [దారు ఖుత్నీ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ఉదూ చేసిన తరువాత ఒక ముస్లిం తన రెండు పాదాలకు “ఖుఫ్ఫైన్” తొడుగుకున్నట్లయితే; తరువాత ఒకవేళ ఉదూ భంగపడినట్లయితే, తిరిగి ఉదూ ఆచరించునపుడు అతనికి ఇష్టమైతే “ఖుఫ్ఫైన్” ను పాదాల నుంచి తొలగించకుండా వాటిపైన తడిచేతులతో మసహ్ చేసి (తడిచేతులతో తడిమి) వాటిని తొడిగి ఉన్న స్థితిలోనే నమాజు ఆచరించవచ్చు. ఈ విధంగా అతడు “జనాబత్” స్థితికి (సంభోగానంతర అశుద్ధ స్థితికి) లోను కానంత వరకు, ఒక నియమిత కాలం వరకు చేయవచ్చు. జనాబత్ స్థితికి లోనైతే మాత్రం ఖుఫ్ఫైన్’ను కాళ్ళ నుండి తొలగించి అతడు గుసుల్ చేయవలసి ఉంటుంది.

https://sunnah.global/hadeeth/te/show/8392